ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 30
సంచిక : 152
పేజీలు : 3
బుధవారం, ఫిబ్రవరి 25, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## భూదాన్ భూముల్లో
# ఆక్రమణలు తొలగింపు

### -పెద్ద ఎత్తున పోలీసు బలగాలనుమోహరింపు







**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఖమ్మం:** అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని 147,148,149 సర్వే నెంబర్లలో దాదాపు 31.0 ఎకరాల భూదాన్ భూముల్లో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం, సూర్యాపేట,నల్గొండ జిల్లాలనుండి వలస వచ్చిన దాదాపు ఆరు వందల కుటుంబాలు ఇక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని బ్రతుకుతున్నారు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో క్రమంగా నివసిస్తున్నారంటూ రెవెన్యూ,పోలీసు అధికారులు అక్కడ నివసిస్తున్న వారిని ఖాళీ చేయించారు.నివాసాలను ఖాళీ చేయించే క్రమంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసులు బలగాలను మోహరించారు,ఖమ్మం జిల్లా పోలీసులే కాకుండా పక్కన ఉన్న భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుండి కూడా అదనపు బలగాలను రప్పించారు,దాదాపు నాలుగు వందల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు,రెవెన్యూ,పోలీసు బలగాలు పెద్ద ఎత్తున మోహరించినప్పటికీ కాలనీ వాసుల నుండి ఎటువంటి ప్రతిఘటన ఎదురవ్వలేదు,అధికారులు సూచించిన దాని ప్రకారం ప్రజలు తమ నివాసాలను స్వచ్ఛందంగా ఖాళీ చేశారు....ఈ మొత్తం వ్యవహారంలో అమాయక పేదలే సమిధలుగా మారారు,కొంతమంది వామపక్ష నాయకులు కమిటీల పేరుతో కోట్ల రూపాయలు బాధితుల దగ్గర వసూళ్లు చేశారని వాపోతున్నారు,ఈ మధ్య కాలంలోనే ఐదు లక్షలు రూపాయలు చెల్లించి వంద గజాలు కొనుక్కున్నానీ ఓ మహిళా కన్నీరు మున్నీరవుతూ ఫోన్ పేల దారా నాయకుల చెల్లించిన డబ్బు తాలుకు లావాదేవీలను చూపిస్తూ బోరున విలపించింది,మరో బాధితుడు కొంత మంది నాయకుల మాటలు నమ్మి ఆడపిల్ల పెళ్లి కోసం దాచుకున్న పదిలక్షల రూపాయలు వెచ్చించి నూట యాభై గజాలు కొనుగోలు చేశానని మీడియా ముందు కంటతడి పెట్టుకున్న సంఘటన హృదయాలను కలచి వేసింది.కండ్ల ముందే కట్టుకున్న ఇల్లు కూలిపోతుంటే తట్టుకోలేక స్పృహ కోల్పోయిన

మిగతా 3లో

## బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**



**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఖమ్మం:**తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి 1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు.ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటీ పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు.తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు.భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు

మిగతా 3లో



## అకాల వర్షం.. కల్లాల్లోనే తడిసిన మిర్చి

**టీ మీడియా, ఫిబ్రవరి 24, భద్రాద్రి కొత్తగూడెం :** వాతావరణం ఒక్కసారిగా మారిపోయి కురిసిన అకాల వర్షం మిర్చి రైతుల పాలిట శాపంగా మారింది. చేతికొచ్చి అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న పంట కల్లాల్లోనే తడిచి పోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లెదుటే నీటిపాలవుతుంటే గుండెలు బాదుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలో అకస్మాత్తుగా కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని గుండెపూడి, అనంతారం, కాకర్ల, బేతాళపాడు, పాపుకొల్లు తదితర గ్రామాల్లో రైతులు తమ మిరప పంటను కోసి ఎండబెట్టేందుకు కల్లాల్లో ఆరబోశారు. వాతావరణం అనుకూలంగానే ఉందని భావించిన తరుణంలో ఊహించని విధంగా కురిసిన వర్షానికి ఆరబోసిన మిరపకాయలు పూర్తిగా తడిచి ముద్దయ్యాయి.ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగుపరుగున వెళ్లి టార్పాలిన్లు, కవర్లు కప్పే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, రాత్రింబవళ్లు కష్టపడి పండించిన మిర్చి ఇలా అకాల వర్షార్పణం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. వర్షానికి తడవడంతో మిర్చి రంగు మారిపోతుందని, నాణ్యత దెబ్బతిని మార్కెట్‌లో కనీస ధర కూడా దక్కదనే భయంతో కన్నీరుమున్నీరవుతున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని ఇప్పుడు ఈ నష్టంతో ఆ అప్పులు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ?ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి కల్లాల్లో తడిసిన మిర్చిని పరిశీలించి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## రూ.67. 20 లక్షలు విలువ చేసే గంజాయి పట్టివేత

**టీ మీడియా, ఫిబ్రవరి 24,వైరా:** లోని ఐఎంఎల్ డిపో ఏదురుగా జాతీయ ప్రధాన రహదారిపై మంగళవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సుమారు రూ. 67.20 లక్షలు విలువ చేసే గంజాయిని పట్టుకున్నారు. 101.5 కిలోల ఎండు గంజాయి తో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్ ను ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ జాయింట్ కమిషనర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ సిహెచ్ శ్రీహరిరావు, సిబ్బంది మంగళవారం వైరాలోని ఐఎంఎల్ డిపో ఏదురుగా జాతీయ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హెచ్ ఆర్ 07 ఎన్ 6184 నెంబర్ గల మారుతి కారును అధికారులు పరిశీలించగా.. ఆ కారులో 101.5 కేజీల ఎండు గంజాయి తో పాటు 2.7 కేజీల హాషీష్ ఆయిల్ లభ్యమైంది. వీటి విలువ సుమారు రూ.67.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారుఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ కు చెందిన మహమ్మద్ అస్లామ్ ఒడిశా రాష్ట్రం కలిమెల నుంచి హైదరాబాద్ కు ఎండు గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల విచారణలో తేలింది. పట్టుబడిన గంజాయి తో పాటు హాషీష్ ఆయిల్, గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న మారుతి కారును, రవాణా దారుడు మహమ్మద్ అస్లామ్ తో పాటు అతని సెల్ ఫోన్ ను వైరా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అప్పగించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా సంబంధించిన సమాచారం తెలిసిన వారు 18004252523 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్ళు ఎంఏ కరీం, బాలు, కానిస్టేబుళ్ళు సుధీర్, వెంకట్, హరీష్, వీరబాబు, హనుమంతరావు, విజయ్, ఉపేందర్ పాల్గొన్నారు.





## పసికందు మరణానికి కారణమైన శిక్షించాలి

### బీసీ సంక్షేమ సంఘం యకులు గుండాల కృష్ణ

**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఖమ్మం:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శివాలయం లో కొంతమంది వ్యక్తుల ఘాతుకానికి బలై 2నెలల చిన్నారి మరణానికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించి,భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసి) కృష్ణ డిమాండ్ చేశారు.మంగళ వారం ఖమ్మం లో జరిగిన బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ దళిత,బీసీ కుటుంబాలకు చెందిన భార్యా,భర్తల పై కిరాతకంగా దాడి చేసి,చిన్నారి మరణానికి కారణమైన వారిపై ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని,బీసీ ల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు.బాదితుల పక్షాన నిలబడి వారికి అండగా నిలవాల్సిన పోలీసులు వారిపైనే కేసులు పెట్టడం శోచనీయం అన్నారు.చిన్నారి మృతికి కారణం అయిన వారిని శిక్షించే వరకు బీసీ సంఘాలు బాధిత కుటుంబానికి అండగా ఉంటాయని స్పష్టం చేశారు. చిన్నారి మృతి పై,గుడిలో జరిగిన ఘటన పై కుమ్మెర గ్రామం వెళ్ళి విచారణ చేసిన బీసీ కమిషన్ కు ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా సంఘటన కు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించేలా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు కూరాకుల నాగభూషణం,బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ, దొడ్డా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల వారపుసంత ప్రారంభం

**టీ మీడియా, ఫిబ్రవరి 24, తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతనంగా సంత ను మంగళవారం సుబ్లేడులో కాంగ్రెస్ జిల్లా నాయకులు బీరోలు సొసైటీ మాజీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి స్థానిక సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంత నేటినుండి ప్రతి మంగళవారం రోజున సుబ్లేడు సెంటర్లో సంత కొనసాగుతుందని గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు, ఆకుకూరలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. మధ్యవర్తుల జోక్యం లేకుండా రైతులు తమ పంటలను నేరుగా విక్రయించే అవకాశం కల్పించడంతో రైతులకు న్యాయమైన ధర లభించనుందని రామ సహాయం నరేష్ రెడ్డి గ్రామ సర్పంచ్ సంఘ బత్తుల స్వాతి సుమన్ రెడ్డి అన్నారు.. గ్రామపంచాయతీ నూతన పాలకవర్గంలో ఈ నూతన సంత ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. ఈ సంత ప్రారంభం తో స్థానిక రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు గ్రామ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. గ్రామంలో నిత్యావసరాల సరుకులు రైతులు పండించిన తాజా కూరగాయలు కొనుగోలు సులభమవడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామస్తులు స్వాగతించారు. సంతను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర అనిల్ రెడ్డి, గండు చంద్రయ్య, బోడ మంజు, మాగి బాలకృష్ణ, కనిల్ కుమార్,బత్తుల వెంకట్ నారాయణ, భూక్యా వీరన్న,వర్డ్ మెంబర్స్ గంధసిరి శ్రీనివాస్, బండారు రాంబాబు,భూక్యా అచ్చమ్మ సతీష్,పోలేపొంగు ముత్యం, మాజీ వర్డ్ మెబర్స్ గుంజ యలమంద,కంచెం వీరన్న,గంధసిరి విజయ్, గంధసిరి ఉపేందర్, కుమార్,పోలేపొంగు శ్రీకాంత్,గంధసిరి నవీన్, గడ్డం కరుణాకర్ రెడ్డి పోలేపొంగు బాలరాజు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఆర్అండ్బీ ఎస్ఈ

**టీ మీడియా,ఫిబ్రవరి24,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి – పేరుపల్లి మధ్య బీటీ, సీసీ రోడ్డు పనులను ఆర్ అండ్ బీ ఎస్ఈ యాకూబ్ మంగళవారం పరిశీలించారు. కారేపల్లి సొసైటీ కార్యాలయం సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జీ పనులను ఆయన పరిశీలించారు. కోమరం భీం సెంటర్ నుండి పేరుపల్లి రైల్వేగేటు వరకు సీసీ రోడ్డు పనులను ఎస్ఈ తనిఖీలు చేశారు. నిర్మాణంలో తీసుకోవల్సిన చర్యలను ఏఈ, కాంట్రాక్టర్ కు సూచనలు చేశారు. రహదారి పనులకు వాడుతున్న మెటిరీయల్లు, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. పనులనాణ్యతలో రాజీ లేకుండా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

# అక్రమాలకు పాల్పడిన సిబ్బంధిపై చర్యలు చేపట్టాలు

### బ్యాంకు ఒత్తిళ్లతో అమాయకులకు ఇబ్బందులు

**టీ మీడియా,ఫిబ్రవరి24, సింగరేణి (కారేపల్లి):**మహిళల పేరుతో అక్రమంగా రుణాలు తీసుకున్న విజేత మండల మహిళ సమాఖ్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండెబోయిన ఉమావతి డిమాండ్ చేశారు.మంగళవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజేత మండల మహిళా సమైక్య సిబ్బంది మొట్లగూడెం, పేరేపల్లి, మాదారం, పోలంపల్లిగ్రామ సమాఖ్య ల పరిధిలోని గ్రామాలలోని గ్రూపు సభ్యుల పేరుతో అక్రమంగా సీసీఐఎఫ్టీ, స్త్రీ నిధి రుణాలు తీసుకున్నారన్నారు. రుణాల మంజూరు చేయించే సందర్భంలో పర్సంటేజీ తీసుకొనటమే కాకుండా ఏకంగా గ్రూపు సభ్యుల పేరుతో రుణాలు తీసుకొని తామే తిరిగి చెల్లిస్తామని నమ్మబలికి కొంతకాలం చెల్లించారన్నారు. అక్రమంగా తీసుకున్న రుణాలను చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు అమాయక గ్రూపు సభ్యులను కట్టాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గ్రూపు సభ్యులకు చెందిన పోదుపు ఖాతాలను హోల్డు లో పెట్టటం, జప్తు లు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. అక్రమంగా రుణాలు తీసుకున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారి నుండి రుణాలను రికవరి చేయాలని డిమాండ్ చేశారు. స్వయం సహాయక సంఘాల రుణాలు మంజూరులో పారదర్శకంతా లోపించిందని, డ్వాక్రా మహిళలకు విధివిధానాలను తెలియజేప్పే వారే అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు.వీరిపై సరైన అజమాయిషి లేక పోవటమే దీనికి కారణమన్నారు. గ్రూపు రుణాలపై సోషల్ ఆడిట్ నిర్వహించి



అక్రమాలను వెలికి తీయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత గ్రూపు సభ్యులకు న్యాయం చేయకుండా అందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఐద్వా నేతలు సూరబాక ధనమ్మ, కేశగాని నీలిమ, కరపటి సీతమ్మ, పాయం వరలక్ష్మి, బానోతు సరోజ, తుమ్మల ధనమ్మ, వెంకట లక్ష్మి, రమాదేవి స్వరూప రాణి, పద్మ, కోటమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి 24,అన్నపురెడ్డిపల్లి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో గల రాజాపురం గ్రామానికి చెందిన శనగరపు పుల్లయ్య (55) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం పనికి వెళ్లే క్రమంలో మార్గం మధ్యలో చాతి నొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఇద్దరు ఎస్ఐలపై ఛీటింగ్ కేసు నమోదు

**-మహిళను నమ్మించి రూ. 1.82 కోట్లు వసూలు ...**

**టీ మీడియా, ఫిబ్రవరి 24,బూరంపాడు:** లాభాలిప్పిస్తామని ఓ మహిళ వద్ద సుమారు రూ 2కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి ఆ తరువాత ఆమెను ఇబ్బందులకు గురి చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటుచేసుకుంది.సారపాకకు చెందిన భూక్యా కుమారి అనే మహిళ వద్ద ఖమ్మంకు చెందిన ఎస్ఐలు మహేష్, రాణాప్రతాప్ లు రూ 1.82 కోట్లు వ్యాపారం చేద్దామని తీసుకున్నారు. పెట్టిన పెట్టుబడికి 35శాతం అధికంగా కొద్ది కాలవ్యవధిలోనే లాభాలు వస్తాయి అంటూ ఆమెను నమ్మించారు. 2023లో భద్రాచలంలో ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్ఐ మహేష్ సారపాకకు చెందిన భూక్యా కుమారితో పరిచయం ఏర్పడింది ఎక్కువ లాభాలు వచ్చే వ్యాపారానికి పెట్టుబడి పెట్టామని కోరారు. మహేష్ తన సోదరుడైన ఎస్ఐ రాణాప్రతాప్ తో కలిసి ఆమెను నమ్మించి రూ 1.82 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇందులో మహేష్, రాణాప్రతాప్ తండ్రి చంద్రయ్య కూడా భాగమై ఉన్నాడు. ఈ ముగ్గురు కలిసి కుమారి తో పెట్టుబడి పెట్టించారు రూ 1.82 కోట్లు ఎప్పుడు అడిగిన ఇవ్వకుండా దాటవేత వైఖరి అవలంభిస్తున్నారు. గట్టిగా అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. డబ్బుల కోసం ఎన్ని ప్రయత్నాలు చేసిన ఫలితం రాకపోవటంతో కుమారి తమ వద్ద ఉన్న ఆధారాలతో బూరంపాడు పోలీసులను ఆశయించి ఫిర్యాదు చేసింది.పిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు

## పేదల గుడిసెల కూల్చివేత అమానుషం :మాజీ ఎంపీ నామ

**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఖమ్మం** :నగర కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములల్లో నివసిస్తున్న వందలాది పేదల గుడిసెలను కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఆక్షేపించారు. ఏళ్ల తరబడి అక్కడ నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న పేద కుటుంబాలకు ముందస్తు గా ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డున పడవేయడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి, చెమటోడ్చి కట్టుకున్న పేదల ఇళ్లను క్షణాల్లో నేలమట్టం చేయడం పేదల గుండెలను పగలగొట్టే చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ కూల్చివేత సమయంలో మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకోవడం, పారదర్శకత లేకుండా చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పేదలపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వానికి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. భూదాన్ భూములల్లో నివసిస్తున్న వారి వివరాలు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు లేదా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడతుందని, వారి హక్కుల కోసం పోరాడతామని నామ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, అది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేసేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## చేతి పంపు ఏర్పటు చేసిన సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ.

**టీ మీడియా ,ఫిబ్రవరి 24 ,కొణిజర్ల** :మండల పరిధిలో బస్వాపురం గ్రామంలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలతో ఏర్పటుచేసిన ఉచిత మంచినీటి చేతిపంపును మంగళవారం వెల్స్ ఫర్ లైఫ్ అధినేత మైకేల్ వైజర్, సిడిఏ కార్యదర్శి, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిఏ కార్యదర్శి ఏనోశ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని బస్వాపురం గ్రామస్తులు తెలియజేయటం జరిగిందన్నారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా 80 వేల రూపాయల విలువగల ఉచిత చేతి పంపును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను ప్రజలు ఇబ్బందులు పడుతున్న చోట గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా ఉచితంగా చేతిపంపులను వేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు వారిని పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎఐసిసి నాయకులు మెషెక్, వర్ధన్, జీవన్ కుమార్ లు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి రైతన్న. ఆందోళన

### నేలకొరిగిన మొక్కజొన్న పంట.

**టీ మీడియా ,ఫిబ్రవరి 24, కొణిజర్ల :**మండల వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరవడంతో రైతన్న ఆందోళన చెందుతున్నారు. రానా రెండు మూడు రోజుల్లో మరో తుఫాన్ ఉందని చూచిన రావడంతో రైతన్న ఆరుగాల కష్టపడి పండించిన మొక్కజొన్న చేతికి వస్తున్న తరుణంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా మిర్చి తక్కువ పండిస్తుండటంతో ఉన్న కాస్త వచ్చిన రోగాలకు తట్టుకొని బయటపడుతుంది అనుకున్న తరుణంలో ఈ అకాల వర్షం తీవ్ర విషాదంలోకి నెట్టేస్తున్నాయని రైతన్న ఆవేదన చెందుతున్నడు.పండిన పంటకు గిట్టుబాటు కాక కన్నీరు పెట్టుకుంటున్న రైతన్నకు సాగర్ శరణ్యం అన్న చందంగా కాలం మారింది.ఇప్పటికే కళ్ళలోకి వచ్చిన మిర్చి అనుకోకుండా వచ్చిన వర్షానికి రైతులు కలవరం చెందుతున్నారు.





## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన ఆర్అండ్‌బీ ఎస్ఈ

**టీ మీడియా,ఫిబ్రవరి24,సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి – పేరుపల్లి మధ్య బీటీ, సీసీ రోడ్డు పనులను ఆర్ అండ్ బీ ఎస్ఈ యాకూబ్ మంగళవారం పరిశీలించారు. కారేపల్లి సొసైటీ కార్యాలయం సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జీ పనులను ఆయన పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను ఎస్ఈ తనిఖీలు చేశారు. నిర్మాణంలో తీసుకోవల్సిన చర్యలను ఏఈ, కాంట్రాక్టర్ కు సూచనలు చేశారు. రహదారి పనులకు వాడుతున్న మెటిరీయల్‌లు, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. పనులనాణ్యతలో రాజీ లేకుండా చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

## కారేపల్లిలో రెండు కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు

### ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**టీ మీడియా,ఫిబ్రవరి24, సింగరేణి (కారేపల్లి) :** ఇంటర్మీడియట్ పరీక్షలకు కారేపల్లి లో రెండు పరీక్షాకేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 250 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు 181 మంది పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపాల్ విజయకుమారి తెలిపారు. మోడల్ స్కూల్(43032)లో ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 284, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 240 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.



## సైబర్ క్రైమ్ ముఠా నాయకుడు ఉడతనేని సాయి వికాస్ చౌదరి అరెస్ట్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, కల్లూరు:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అంతర్జాతీయ సైబర్ నేరాల కేసులో కీలక నిందితుడు ఉడతనేని సాయి వికాస్ చౌదరిని పోలీసులు అరెస్ట్ చేశారు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ వివరాలను వెల్లడించారు. సాయి వికాస్ చౌదరితో పాటు అతని భార్య నాగ ప్రియను కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారువివరాల్లోకి వెళితే 2022 వ సంవత్సరం నుండి విదేశీ పౌరులను టార్గెట్ గా చేసుకుని అక్కడ కొంతమంది వ్యక్తులతో పరిచయాలు ఏర్పాటు చేసుకుని కాల్ సెంటర్లు నడుపుతూ మన దేశ పౌరులకు పోన్లు చేయిస్తూ క్రిప్టో ట్రేడింగ్, గేమింగ్ బెట్టింగ్,ఓటిపి మోసాలు చేయడమే కాకుండా వివాహ సంబంధాలు కుదిర్చే మ్యాట్రిమోనీల పేరుతో పోన్లు చేసి అధిక లాభాలు చూపి వారి ఆఫర్లకు ఆకర్షితులైన వారిని వారు నిర్వహించే టెలిగ్రాం గ్రూపుల్లో యాడ్ చేసి వారికి వివిధ రకాల లింకులు,క్యూఆర్ కోడ్స్ పంపిస్తూ వారి ఎకౌంట్ల నుండి డబ్బులను కాజేసేవారిని ఏసిపి పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ చేస్తున్నామని,వివిధ బ్యాంకుల్లో ఎకౌంట్లు అవసరం ఉందని చెప్పి నమ్మించి ఏజెంట్లకు భార్య నాగప్రియ ద్వారా కమీషన్ ఇప్పించి ఇతరుల చేత ఎకౌంట్లు తెరిచి వారికి నెలకు పది వేల రూపాయల నుండి యాభై వేల రూపాయల వరకు ఇచ్చి దాదాపు ఇరవై రెండు మందితో ఎకౌంట్లు తెరిపించినట్లు నేరం అంగీకరించాడని ఏసిపి వసుంధరా యాదవ్ తెలిపారు. అంతే కాకుండా సాయి వికాస్ చౌదరి,బార్య నాగప్రియలతో పాటు అడపా రామ్ వెంకట్ చౌదరి,అడపా సూర్య వెంకట తరుణ్,ఇలాసరపు అనిరుద్, పోట్రూ వంశీ,పోట్రూ చైతన్య సాయి,దోసపాటి నవీన్, నల్లబోతుల భవాని,కాపుగంటి జోగేంద్ర శేషు, దేవుళ్ళ వేణు,మామిడిశెట్టి సాయి,పఠాన్ ఇమ్రాన్ ఖాన్,ఉప్పతల గోపి,దొబ్బల వెంకటేష్ లను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించగా మరో ఎనిమిది పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

### భూదాన్ భూముల్లో

యువకుడు .ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసేటపుడు మీకోసం మా ప్రాణాలైనా ఇస్తాం,మీ స్థలాలు ఎక్కడికి పోవంటూ నాయకులు చెప్పిన మాయ మాటలు నమ్మి తిని తినక,కడుపు అయగట్టుకుని అహర్నిశలు శ్రమించి,నిలువ నీడకోసం లక్షలు రూపాయలు దారబోసి స్థలాలు కొనుగోలు చేస్తే తీరా ప్రభుత్వ అధికారులు స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి వచ్చినపుడు ఏ నాయకుడు కనబడటం లేదని,అందరూ పోన్లు స్విచ్ ఆఫ్ సుకున్నారంటూ బాదితులు ఆగ్రహం వ్యక్తం చేసారు,ఈ సందర్భంగా కొంతమంది బాధితులు మీడియాతో మాట్లాడుతూ మా దగ్గర అక్రమంగా వసూళ్ళు చేసిన నాయకులపై ఆధారాలతో కేసులు పెడతామని దయచేసి పోలీసు అధికారులు తగిన న్యాయం చేయాలంటూ పోలీసు అధికారులను గద్గద స్వరంతో వేడుకున్నారు.

## భక్తులకు ఇబ్బందులు రాకుండా విధులను నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**టీ మీడియా, ఫిబ్రవరి 24, భద్రాచలం:** శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామ చంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు విజయవంతంగా జరగడానికి అధికారులు కలిసికట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహించారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టిన టాయిలెట్లు శుభ్రంగా ఉండేలా చూడాలని,ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు 4 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురుతున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరు తిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో



కి ఆదేశించారు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కల్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి రాహుల్ మాట్లాడుతూ విఐపి లకు వీవీఐపీలకు ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉన్నందున వారికి కేటాయించిన సెక్టార్లలో ఉదయం నుండే విధులలో ఉండి విజయవంతంగా జరిగేలా చూడాలని అన్నారు. ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో ఏర్పాటు చేస్తున్నామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో దామోదర్ రావు, పాల్గొన్నారు.

## అడవుల నరికివేతతో భవితకు ప్రమాదం

### -ఇసుక కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు భారీ వృక్షాల నేలమట్టం

### తుడుండెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి



**టీ మీడియా, ఫిబ్రవరి 24, మణుగూరు:** అడవులను రక్షించాల్సిన అధికారులే వందల ఎకరాల్లో భారీ వృక్షాలను నరికివేసి, అడవులను ధ్వంసం చేస్తూన్నారని, అర్ధరాత్రికి రాత్రే రహదారులు నిర్మించి, ఇసుక ర్యాంపుల కోసం ఫారెస్ట్ అధికారులే అక్రమార్కులకు అండగా ఉంటూ వారికి కొమ్ముకాస్తున్నారని తుడుండెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడవులు ఆదివాసీల జీవనాధారమని, ఒక వైపు ప్రకృతిని, అడవులను సంరక్షించాలి.సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనసంరక్షణ, హరితహారం వంటి పథకాలపై రూ.వేల కోట్లు ఖర్చు పెడితే, ఆ అడవులను రక్షించాల్సిన అటవీ అధికారులు మాత్రం మణుగూరులో డబ్బులకు లోబడి అక్ర మార్కులతో చేతులు కలిపి అడవులను భూస్థాపితం చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలోని రథం గుట్ట అటవీ భూములపై అక్రమార్కుల కన్నుపడిందని, ఫారెస్ట్ అధికారులు అండతో రోడ్డు నిర్మాణం పేరుతో జేసీబీలతో వేల చెట్లను నరికి, గుట్టలను సైతం కొలగొడుతున్నారని విమర్శించారు. పేదవాళ్ళు కట్టెలు కొట్టుకున్నా, పశువులను మేపుకున్నా కేసులు పెట్టే ఫారెస్ట్ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడివిని నాశనం చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. అధికారుల అక్రమాలను ఎండగట్టేందుకు ఈ నెల 28న ఎఫ్డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ముట్టడి కార్యక్రమంలో అఖిల పక్ష సంఘాలు, ఆదివాసీ సంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. సమావేశం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపీ, రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, ఎండి షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, డేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, లక్కింశెట్టి హేమలత పాల్గొన్నారు.

## సైన్స్ అన్వయంతో ఉన్నత శిఖరాలు

### -డీఈఓ నాగలక్ష్మి



**టీ మీడియా, ఫిబ్రవరి 24,రుద్రంపూర్:** నిత్య జీవితంలో సైన్స్‌ను అన్వయించుకుంటూ జీవన విధానంలో భాగంగా మార్చుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి అన్నారు. మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఆనంద ఖని పాఠశాల నందు జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీల్లో సుమారు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో 9వ తరగతి చదువుతున్న కె.వరుణ్ సాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగన్నాథపురం విద్యార్థి, ప్రథమ బహుమతిని సాధించాడు. ఈ విద్యార్థికి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయిని బి.దుర్గా శైలజ గైడ్ టీచర్‌గా మార్గనిర్దేశనం చేశారు. ద్వితీయ బహుమతి బి. ధనుష్, ఉన్నత పాఠశాల ఆనందఖని విద్యార్థి, తృతీయ బహుమతి షేక్ నజీమా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భద్రాచలం విద్యార్థిని సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు నాగరాజ్ శేఖర్, సైదులు, సతీష్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు అమీరుద్దీన్, యశోద, పాల్గొన్నారు.



## దానవాయిగూడెం ప్రాంతంలో ధర్నా

**టీ మీడియా, ఫిబ్రవరి 24, ఖమ్మం :**దానవాయిగూడెం పార్క్ ఏరియా వాసులు మేకల నారాయణ బోర్డు ప్రాంతంలో ధర్నా నిర్వహించారు . ఆ ఏరియా లో ఉన్న ప్రజలు డస్ట్ ప్రాబ్లమ్ తో అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నామని మున్సిపల్ కమిషనర్ కు , ఖమ్మం జిల్లా కలెక్టర్ కు , పొల్యూషన్ బోర్డుకి , ఆర్టిఏ ఆఫీసర్ కి , మంత్రి కి వినతి పత్రాలు ఇవ్వటం జరిగినది . కానీ ఇంత వరకు ఎవరి నుంచి కూడా స్పందన లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు . ఈ విషయం తెలుసుకున్న త్రీ త్రీటౌన్ సిఐ మోహన్ బాబు ఆ ప్రాంతానికి వచ్చి విషయాన్ని పరిగణనలోకి తీసుకొని హామీ మేరకు ధర్నాను విరమింప చేయడం జరిగిందని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు . దానవాయిగూడెం పార్కు ఏరియా 48వ డివిజన్ ప్రాంతము నందు సివిక్ కాంట్రాక్టు కంపెనీ వారు మున్నేరు కరకట్ట నిర్మాణం కొరకు మిక్సింగ్ ప్లాంట్ ను ఆ ప్రాంతం నందు ఏర్పాటు చేయడం జరిగినది . దానికోసం వచ్చే హెవీ వెహికల్స్ లో అధికలోడుతో రాకపోకలు సాగించడం వలన రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్లలోకి దుమ్ము , దూళి రావడం వలన నివాసస్తులు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇటీవలే ఆ ప్రాంతంలో నివసించే వాసి గండ్ర వెంకటేశ్వర రావు అనే వ్యక్తి ఈ డస్ట్ వల్ల ఊపిరితిత్తులు పాడైపోయి చనిపోవడం జరిగిందని అన్నారు . పెద్దవయసు వారు , చిన్న పిల్లలు ఈ డస్ట్ వల్ల తరచు హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారు . తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

### బోర్డు ఆదేశాల మేరకు

భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూలి భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు.